

నవభూమి
తెలంగాణ
అనుబంధం
02 మే,2025 శుక్రవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


# అమ్మ లాంటి గుణం మన మాధురమ్మ గుణం

- మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చే సందర్శకుల కోసం
- స్వహస్తాలతో మామిడికాయ పచ్చడి పెట్టిన మంత్రి పొంగులేటి సతీమణి మాధురి







**తుమ్మలపల్లి ప్రసాద్ / హైదరాబాద్ మే 1 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** వేడి వేడి అన్నంలో కాస్తంత ఆవకాయ పచ్చడి, నెయ్యి వేసుకొని తినడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలవాటు. అందుకే వేసవి కాలం వచ్చిందంటే చాలు.. చాలామంది తమ అమ్మగారింటి నుంచి వచ్చే ఆవకాయ పచ్చడి కోసం ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకంటారా..? అమ్మగారింటి నుంచి ఆవకాయ పచ్చడి రావడం సహజం, కానీ అదే ఆవకాయ పచ్చడి మంత్రి సతీమణి చేతుల మీదుగా తయారై మనం తినే పల్లెంలోకి వస్తే.. ఆ సంతోషమే వేరు కదా! ఈ విషయంలో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసుకు వచ్చే అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అదృష్టవంతులనే చెప్పాలి. ఇంతకీ విషయమేమిటంటే..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు.. స్వయంగా మాధురి క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడి కాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు.

ఇలా తయారైన పచ్చళ్లను ఏం చేస్తారో తెలుసా?

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ సందర్భంగా మంత్రి సతీమణి మాధురి చేతుల మీదుగా తయారైన మామిడి కాయ పచ్చడిని కూడా వడ్డిస్తుంటారు. అంతేకాదు పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్, క్యాంపు ఆఫీసు, హైదరాబాద్ లోని తమ ఆఫీసుల సిబ్బందికీ జాడీల కొద్దీ పచ్చళ్లు పంపిస్తుంటారు. మరికొన్ని జాడీల పచ్చళ్లను తమ వియ్యంకుల కుటుంబాలకు, సమీప బంధువులకు కూడా పంపిస్తుంటారు. ఇలా ఏటా పచ్చళ్ల తయారీ ప్రక్రియను మంత్రి సతీమణి మాధురి ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

# మమ్మల్ని ఆదర్శంగా తీసుకోండి
# కేంద్రానికి రేవంత్ సూచన

**హైదరాబాద్, మే 1**: దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేస్తామంటూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కులగణన నిర్ణయం విషయంలో రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని.. రాహుల్ పాదయాత్రలో కుల గణనపై చర్చ చేశారన్నారు. కుల గణన చేయాల్సిందేనని రాహుల్ తేల్చి చెప్పారని తెలిపారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. తూతూ మంత్రంగా కుల గణన చేస్తే దానితో ఎలాంటి ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. కుల గణన దేశాన్ని జిరాక్స్ తీసినట్టు అవుతుందన్నారు. జిరాక్స్ తీస్తే రోగం ఏంటి? ఏ మందు



వేయాలి అని తెలుస్తుందని తెలిపారు.

తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు చెప్పారు. మంత్రుల కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. తెలంగాణ మోడల్ దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు.

# చెరువులను రక్షించడం
# సామాజిక బాధ్యత

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- హైడ్రా అధికారులతో కలిసి చెరువుల పరిశీలన





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి మే 1:** చెరువులను సుందరంగా తీర్చిదిద్దడం వల్ల జీవ వైవిద్యం పెంపొందుతుందని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. హైడ్రా ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువుల పునర్జీవనంలో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని తమ్మిడి కుంట సుందరీకరణ, పునరుద్ధరణ పనులను హైడ్రా అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ సంస్థ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా చేపట్టిన మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు సుందరీకరణ పనులను హైడ్రాధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని, జీవ వైవిధ్యం పెరుగుతుందని తెలిపారు. చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేవారు కనబడే దేవుళ్ళతో సమానమని తెలియచేశారు. చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్టను పటిష్టపరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ, అలుగు మరమ్మత్తులు, పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ వంటి పనులు చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైడ్రా డీఈలు నాగరాజు, మోహన్, హైడ్రా టెక్నికల్ కన్సల్టెన్సీ యూనిస్, సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,మోహన్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు

# సీఎంవోలో అధికారుల శాఖల మార్పు



**హైదరాబాద్-నవభూమి బ్యూరో:** ముఖ్యమంత్రి కార్యాల యం (సీఎంవో)లో పని చేస్తున్న అధికారుల శాఖల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఇటీవల సీఎంవో నుంచి ముగ్గురు అధికారులు బదిలీ కావడం, కొత్తగా సీఎం ముఖ్య కార్యదర్శిగా రిటైర్డ్ ఐఏఎస్ శ్రీనివాసరాజు నియమితులవడంతో ఆయా శాఖలను సర్దుబాటు చేశారు. సీఎం ముఖ్య కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ శేషాద్రికి ఇప్పటికే ఉన్న శాఖలతోపాటు వ్యవసాయం, పౌరసరఫరాలను అదనంగా అప్పగించారు. ఇప్పటిదాకా విద్య(పాఠశాల, ఉన్నత, సాంకేతిక విద్య)తో పాటు మరికొన్ని శాఖల బాధ్యతలను మాణిక్‌రాజ్ పర్యవేక్షిస్తుండగా.. విద్యా శాఖ నుంచి ఆయన్ను తప్పించారు. శ్రీనివాసరాజుకు ఆ శాఖతోపాటు ఆర్ అండ్ బీ, అటవీ, ఎస్సీ-ఎస్టీ-బీసీ-మైనారిటీ సంక్షేమం, హౌసింగ్ వంటి కీలక శాఖలను అప్పగించారు. సీఎం ఓఎస్డీగా ఉన్న వేముల శ్రీనివాసులుకు మహిళాశిశు సంక్షేమం సహా ప్రజావాణి, సీఎంఆర్ఎఫ్ బాధ్యతలు అప్పజెప్పారు.

**వి.శేషాద్రి, సీఎం ముఖ్య కార్యదర్శి:** సాధారణ పరిపాలన, శాంతి భద్రతలు, హెూం, రెవెన్యూ, న్యాయ, ఆర్థిక, పౌరసరఫరాలు, వ్యవసాయం, శాసనసభ వ్యవహారాల శాఖలు, ప్రణాళిక విభాగం, ఓవరాల్ ఇన్‌చార్జి ఆఫ్ సీఎంవో

**శ్రీనివాసరాజు, సీఎం ముఖ్య కార్యదర్శి:** విద్య, ఆర్‌అండ్ బీ, రవాణా, హౌసింగ్, అటవీ, పర్యావరణం, బీసీ-ఎస్సీ-ఎస్టీ-మైనారిటీల సంక్షేమం, దేవాదాయ శాఖలు

**కె.మాణిక్‌రాజ్, సీఎం కార్యదర్శి:** మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ(కమర్షియల్ ట్యాక్స్, ఎక్సైజ్), మైన్స్, వైద్యం, విపత్తుల నిర్వహణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి

**బి.అజిత్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి:** పరిశ్రమలు, విద్యుత్తు, ఐటీ, స్పోర్ట్స్, కార్మిక, యువజన వ్యవహారాల శాఖలు, సీఎం భద్రత, అపాయింట్‌మెంట్లు, సీఎంవో నిర్వహణ

**వేముల శ్రీనివాసులు, సీఎం ఓఎస్డీ:** మహిళాశిశు సంక్షేమం, సమాచార, పౌరసంబంధాలు, టూరిజం శాఖలు, ప్రజావాణి, సీఎంఆర్ఎఫ్, సీఎంవోలో కంప్యూటరీకరణ

# ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-3 జి.యం




**రామగిరి, మే 01 నవభూమి న్యూస్:** ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 5.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.09 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 43.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 37.76 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 88 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.46 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఏప్రిల్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.00 లక్షల టన్నులు అనగా 100 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.09 లక్షల టన్నులు అనగా 76 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వేసవి కాల ఉష్ణోగ్రతలనకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఎపిఎ జియం




**రామగిరి, మే 01 నవభూమి న్యూస్:** ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు ఏప్రిల్ నెలలో నిర్దేశించిన 0.16 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.13 లక్షల టన్నులు అనగా 84 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగంలో చేరుతున్న వారు సంబధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

# దశ దిన కర్మకు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణంలోని స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి సమీపంలో నివాసం ఉంటున్నటువంటి అరికపురం రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారిది పేద కుటుంబం కావడంతో దశదిన కర్మ కూడా చేయడానికి కూడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు.వారి దీనస్థితిని తెలుసుకున్న ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి,పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు సట్ల మహేందర్,కోశాధికారి తూముల సురేష్ , ఉపాధ్యక్షుడు బొద్దుల సతీష్,సభ్యులు జెట్టి శ్రీనివాస్, జె సతీష్, మోటం తిరుపతి,కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 వరకు పోలీస్ యాక్ట్ అమలు

- ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ సభలు నిషేధం
- అనుమతులు లేకుండ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు
- చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులు
- నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలి
- ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి మే 01(నవభూమి ప్రతినిధి):** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల 01 నుండి 31 వరకు అమలులో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని, ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు

# అత్యాచారం కేసులో నిందితునికి 20 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్ష

- 25 వేల రూపాయలు జరిమానా విధింపు
- జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ కఠినమైన శిక్షలు తప్పవు
- ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు
- నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను అభినందించిన ఎస్పీ
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి మే 01(నవభూమి ప్రతినిధి):** రాత్రి ఇంటి ముందర నిద్రించే సమయంలో మైనర్ బాలికను ఎత్తుకెళ్లి నోట్లో గుడ్డను కుక్కి అత్యాచారం చేసిన కేసులో నేరం రుజువవ్వడంతో నేరస్తునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 25 వేల రూపాయలు జరిమానా వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్. సునీత గురువారం తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. కేసు యొక్క వివరాలు కొత్తకోట పోలీస్టేషన్ పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సమీప బంధువు చిన్ననాన్నమ్మ చనిపోవడంతో దిన కార్యాలలో పాల్గొనేందుకు పాఠశాల నుండి వచ్చిన మైనర్ బాలికపై అదే సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జి,చెన్నయ్య అనే వ్యక్తి ఒంటరిగా పడుకున్న అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు గ్రామానికి చెందినప్పటికీ కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా మదనాపురం మండల కేంద్రంలోని అమ్మమ్మ ఇంటి దగ్గర ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతుండేది. ఈ సంఘటన ఫిర్యాదుదారు తేది:18-05-2021 రాత్రి ఒంటరిగా పండుకున్న మైనర్ బాలికపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడినట్లు కొత్తకోట పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి కొత్తకోట ఎస్సై నాగ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేయగా అప్పటి సీఐ మల్లికార్జున్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు.

బాలిక ఫిర్యాదు మేరకు సంఘటన జరిగిన ప్రాంతంలో ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరించి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థిని కుటుంబ సభ్యులు దిన కార్యాలను కానాయిపల్లి శివారులోని శివాలయంలో నిద్ర చేయుటకు వెళ్లారు. అదే రోజు రాత్రి భోజనం చేసిన అమ్మాయి అత్త, మామ, బాబాయి లతో కలిసి ఇంటి ముందు పడుకున్నారు. వారిని గుర్తించిన నేరస్తుడు చెన్నయ్య నిద్రపోతున్న అమ్మాయి దగ్గరికి వెళ్లి నోట్లో చున్నీ కుక్కి బలవంతంగా అక్కడనుండి తమ ఇంట్లోకి ఎత్తుకెళ్లి శారీరకంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. నిద్రలో మేల్కొన్న మామ, అత్త ఇరువురు లేచి అమ్మాయి కోసం వెతుకుతుండగా నేరస్థుడు భయంతో వదిలిపెట్టి పారిపోయాడు. ఇది గుర్తించిన చుట్టు ప్రక్కన వారు తమ సమీప బంధువులు పోలీసులకు సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులకు తెలియజేశారు. దీనిలో భాగంగా సాంకేతికంగా అవసరమైన ఆధారాలను సేకరించి నివేదికను తయారు చేసి, అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి సీఐ మల్లికార్జున్ రెడ్డి, ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కేసు నమోదు చేసి పైన పేర్కొనబడిన నిందితులను రిమాండ్ కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు ప్రస్తుత సీఐ రాంబాబు, ఎస్సై ఆనంద్, వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి కె. సత్యం, హెడ్ కానిస్టేబుల్ జి.మన్యం కొండ, కోర్టు కానిస్టేబుల్, ఆధ్వర్యంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. శ్రీనివాసచారి వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్. సునీత తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## కరాటే సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**రామకృష్ణాపూర్–నవభూమి–** స్థానిక ఠాగూర్ స్టేడియంలో కరాటే మాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సింగరేణి సహకారంతో సమ్మర్ క్యాంప్ ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, ఒలంపిక్ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కరాటే,కర్ర సాము,యోగ నేర్చుకోవాలని టీవీలకు, మొబైల్స్ కి దూరంగా ఉండాలని తెలిపారు.ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఈ విద్యలను నేర్పించడానికి సింగరేణి ఠాగూర్ స్టేడియం ఎంతగానో ఉపయోగపడుతుందని,ఈ సందర్భంగా సింగరేణి జిఎం కు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ప్రతి సంవత్సరం క్యాంపు నిర్వహిస్తున్నందుకు గాను శ్రీనివాస్ ను అభినందిస్తూ సన్మానించారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ



**రామగిరి, మే 01 నవభూమి న్యూస్:** సెంటినరీ కాలనీలోని ఐఎన్టియుసి ఆఫీసు నందు జరిగిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రెటరీ బెల్లం జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరు నిరుపేద కుటుంబాలకు తొట్ల తిరుపతి యాదవ్ చేతుల మీదుగా సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్ర రావు, మండల అధ్యక్షులు రొడ్డ బాపు,టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లే రామ్మూర్తి ,సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్, సత్రం సమ్మయ్య, మంగయ్య పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

### జిల్లా పరిషత్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో 100% పదవ తరగతి ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు

**వర్ధన్నపేట మే 1(నవభూమి):** వర్ధన్నపేట మండలం ల్యాబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 100% పదవ తరగతి ఫలితాలు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగంలో మండల ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని పాఠశాల ఆవరణంలో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన విద్యార్థిని విద్యార్థులు సంఘ జయశ్రీ పబ్బోజు సుమిత్ పబ్బోజు మధుప్రియ లను పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపి,కేక్ కట్ చేసి, మిఠాయి పంచుకొని ఘనంగా వేడుకను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్ ఉపాధ్యాయులు, బాలకిషన్, వెంకటస్వామి, నాగరాజు, భూక్య హరిలాల్, శివకుమార్, జలగం రఘువీర్, ప్రభాకర్ లు,ఆప్ కమిటీ చైర్మన్ సునీత ,విద్యార్థుల తల్లిదండ్రులు నరసయ్య , శ్రీనివాస్ ,సుహాసిని , సంపత్ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# రెండు పడకల ఇండ్ల జాబితాలో అవకతవకలు

■ పునః పరిశీలించాలని బిఆర్ఎస్ డిమాండ్

**రామకృష్ణాపూర్–నవభూమి–** క్యాతనపల్లి మున్సిపాలిటీలో బుధవారం విడుదల చేసిన రెండు పడుకల ఇండ్ల లిస్ట్ లో అవకతవకలు జరిగాయని పునః పరిశీలించాలని బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్ డిమాండ్ చేశారు.గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రాజా రమేష్ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో విడుదల చేసిన రెండు పడుకల ఇండ్ల జాబితాలో పేదవారికి కాకుండా ఆస్తి,ఇండ్లు ఉన్న వారికి,కాంగ్రెస్ ప్రభుత్వ కార్యకర్తలకే కేటాయించారని మండిపడ్డారు.గతంలో అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలు ప్రస్తుత జాబితాలో రాకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు.వెంటనే పున: పరిశీలించి నిరుపేదలైన పేదవారికి అందజేయాలని డిమాండ్ చేసారు. గతంలో అర్హులైన వారిని అనర్హులుగా తీసివేసి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నవారిని అర్హులుగా ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.అర్హులైన పేదవారికి వచ్చేలా రీ సర్వే చేసి జాబితాలో నమోదు చేయాలని,లేనియెడల పేద కుటుంబాలతో ధర్నా కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్



పార్టీ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, బడికల సంపత్, మాజీ కౌన్సిలర్లు రేవెల్లి ఓదెలు, జిలకర మహేష్, పారుపల్లి తిరుపతి, గడ్డం రాజు,బొమ్మ భూమయ్య గౌడ్, నందిపేట సదానందం, ఆశనవేని సత్యనారాయణ,వేనంక శ్రీనివాస్, చంద్రమౌళి, టైలర్ రాజు, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,చంద్ర కిరణ్, కలీం,దబ్బేటి సంతోష్ కరుణాకర్,కుర్మ దినేష్,దేవి సాయి కృష్ణ,కొండ కుమార్, మనీ, శివ,నవీన్,మహిళా నాయకురాల్లు అమ్మక్క, కార్యకర్తలు పాల్గొన్నారు

# క్యాతనపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుని తొలగింపు

■ త్వరలో నూతన అధ్యక్షుని ఎంపిక

**రామకృష్ణాపూర్–నవభూమి–** పట్టణంలోని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ (259/19) నుంచి జర్నలిస్ట్ పత్రిక విలేఖరి కలువల శ్రీనివాస్ ను అధ్యక్ష పదవి నుండి తొలగిస్తున్నట్లు క్లబ్ ప్రధాన కార్యదర్శి రామిల్ల శ్రీనివాస్ తెలిపారు.గురువారం క్లబ్ సభ్యులు సమావేశమై తీర్మానం చేశారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కలువల శ్రీనివాస్ క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉంటూ క్లబ్ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తన వ్యక్తిగత స్వార్థంతో ప్రెస్ క్లబ్ ను వేరే క్లబ్ లో విలీనం చేస్తున్నట్లు ఇటీవల చేసిన ప్రకటనను క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు.ఈ విషయంపై బుధవారం మంచిర్యాల జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్షులు డేగ సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి వారికి వినతిపత్రం అందజేశామని తెలిపారు.ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.త్వరలో క్లబ్ నూతన అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుందని, పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద



సంస్థలు రాజకీయ పార్టీలు గమనించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్,ప్రచార కార్యదర్శి రామిడి సాయి సృజన్,సంయుక్త కార్యదర్శి పోలు దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# బాధితులకు ఆర్థిక సహాయం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

■ కష్టాలలో పలుకరిస్తూ అందరి మన్ననలు పొందుతున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

■ ఆపదలో అండగా ఉంటూ సహాయాన్ని అందిస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి మే1 ( నవభూమి)** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఎలాంటి ఆపదలో ఉన్న అందరిని పలకరిస్తూ తోచిన ఆర్థిక సహాయం చేస్తూ బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ ప్రజల అందరి మన్ననలు పొందుతున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తన సేవలలో భాగంగా సన్నూర్ గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు మడిపేద్ది పూలమ్మ, వడ్ల సోమయ్య, ఇటీవల అనారోగ్యం తో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి



తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన.ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి

పరుపతి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్

మండల పార్టీ యూత్ నాయకులు లిఎల్లస్వామి, చందు రామ్, సాయి గౌడ్, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్ గౌడ్, చందు లక్ష్మణ్, ఐత రవి, బొమ్మేర అశోక్, రాజేష్,

స్థానిక నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమాళ్ళు, మాజీ ఉప సర్పంచ్ పయ్యాల కొమురుమాళ్ళు, పార్టీ నాయకులు అల్లోజు వేణు, చిన్నపాక శ్రీను, మహేందర్, సురేష్, వెంకటేష్, పణి కుమార్, మురళి, నవీన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎమ్ఎస్ ఆధ్వర్యంలో ఏఎల్పి గనిలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



**రామగిరి, మే 01 నవభూమి న్యూస్:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఏఎల్పి గనిలో హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేత కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. కార్మికుల సమగ్ర అభివృద్ధి, హక్కుల పరిరక్షణలపై చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ బండారి క్రాంతి కిరణ్, బ్రాంచ్ ఆర్గనైజర్ సెక్రటరీ నామిని సంతోష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రేవల్లి రాజశేఖర్‌లు జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, "కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది. వారి హక్కులు, సంక్షేమం కోసం సంఘాలుగా కలిసికట్టుగా పోరాడాలి" అని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్మికుల సమస్యలపై మాట్లాడారు. ప్రభుత్వంతోపాటు ప్రాతినిధ్య కార్మిక సంఘాలు కార్మికుల భద్రత, వేతనాలను మెరుగుపరిచే దిశగా చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు ఏకతాటిపై ముందుకు సాగే ఈ వేడుక శ్రమికుల్లో నూతన ఉత్సాహం నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు

# విద్యార్థినులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు





**రామగిరి, మే 01 నవభూమి న్యూస్:** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయి ర్యాంకులు సాధించిన రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు పాగాల రసిత(558) శ్రీమంతుల లోహిత(557)లను ఐటి పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథనిలో గురువారం అభినందించారు. విద్యార్థినులు ఎంపిక చేసుకున్న కళాశాలలో చదివిస్తానని ఉన్నత విద్యనభ్యసించడానికి బలహీనవర్గాల పిల్లలకి ఎల్లప్పుడూ అండదండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం ధృఢ సంకల్పంతో పనిచేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ మేడే వేడుకల్లో యారం పిచ్చిరెడ్డి

**బూర్గంపాడు మే 1 నవభూమి:** బూర్గంపాడు మే డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొన్న మినిమం వెజ్ బోర్డ్ మెంబర్ ఐటిసి, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించి భద్రాచల సీతారామచంద్ర స్వామి ప్రతిమను అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మినిమం వెజ్ బోర్డు చైర్మన్ జనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుందాం

- అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు
- వీపనగండ్ల మండల కేంద్రంలో ఘనంగా మహనీయుల జయంతి జాతర వేడుకలు

**వీపనగండ్ల మే 2 నవభూమి-** బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం మహనీయులు ఎంతో కృషి చేశారని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. కృష్ణయ్య అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. కృష్ణయ్య, కెవిపిఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాపు రాధాకృష్ణ, మహనీయుల విగ్రహాల కమిటీ చైర్మన్, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు మీసాల రామన్న, గౌరవ సలహాదారులు మీసాల శ్రీను, సంస్కృతిక సారథి కళాకారులు దయ్యాపు కృష్ణయ్య, సీనియర్ కళాకారుడు సాయి బాబు, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డల రాముడు, ప్రధాన కార్యదర్శి దయ్యపు రాజు, ఉపాధ్యక్షులు పాము నాగులు, కార్యదర్శి మీసాల రాజశేఖర్, కోశాధికారి మీసాల గంగూలీ, కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ ప్రజలు, మహిళలు, యువకులు ఎస్సీ కాలనీ అంబేద్కర్ భవనం నుండి,



మహనీయుల విగ్రహాల వరకు ర్యాలీగా వెళ్లి మహనీయులకు పూలమాలలు వేసిన అనంతరం, కళాకారుల ధూంధాం, అంబేద్కర్ జీవిత చరిత్రలతో వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

దళిత రత్న అవార్డు గ్రహీత మీసాల ఎల్లేష్ ను సన్మానించిన కమిటీ సభ్యులు

మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా, హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో దళిత రత్న అవార్డు అందుకున్న మీసాల ఎల్లేష్ ను, వీపనగండ్ల మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం వీపనగండ్ల మండల కేంద్రంలో మహనీయులను స్మరించుకుంటూ మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ఎంత సంతోషంగా ఉందని, మరి అదే విధంగా 2025 సంవత్సరానికి దళిత రత్న అవార్డు అందుకున్న సందర్భంగా, తనను సన్మానించిన కమిటీ సభ్యులందరికీ, పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు









# మేడే స్ఫూర్తితో కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

- న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఘనంగా 139వ మేడే

**గుండాల మే 1 నవభూమి:** ప్రపంచ కార్మికుల పోరాట దినోత్సవం 139వ మే డే సందర్భంగా గుండాల మండల కేంద్రంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు సంఘాల ఆధ్వర్యంలో గుండాల (కొత్త గుంపు) సెంటర్లో హమాలీ సంఘం ఆధ్వర్యంలో, గుండాల ప్రధాన రహదారి పక్కల న్యూడెమోక్రసీ పార్టీ స్థలం (ఏపీఆర్) సెంటర్లో అరుణ పతాకాలు ఎగరవేసి ఘనంగా మేడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న లు పాల్గొని మాట్లాడుతూ చికాగో కార్మికులు చిందించిన రక్తముతో సృష్టించినదే ఎర్రజెండా అని కొనియాడారు. ఎర్రజెండా వెలుగులో ప్రపంచంలో, దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని, పీడిత ప్రజలు పోరాడి అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. రాచరిక ప్రభుత్వాలను సైతం నేలమట్టం చేసిన చరిత్ర ఎర్రజెండాకు ఉన్నదని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఎర్రజెండా నాయకత్వంలో అనేక తిరుగుబాట్లు జరిగాయని, భూమి సమస్య ప్రాతిపదికన దున్నేవానికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాల భూములను పీడిత ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండాకే దక్కిందని అన్నారు. మేడే చికాగో కార్మికుల అందించిన పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్




టి యు అరెం నరేష్, పర్శక రవి, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణన్న, బానోతు లాలు, గుండాల మాజీ ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, కల్తీ నరసింహారావు, మోకాళ్ళ సూర్యనారాయణ హామాలి సంఘం నాయకులు గడ్డం నగేష్, తాటి కృష్ణ, మెంతిని నగేష్, సత్తు సట్టు ధనరాజు, ఆవుల సదయ్య, చేబోతు రవి, మొక్క శంకర్, సుంచు శివ, బానోతు భాను, భవన కార్మిక సంఘం నాయకులు బానోతు చంధ్య మొక్క శ్రవణ్, దుబ్బ దేవేందర్, ఉప్పు వెంకటేశ్వర్లు, దేవి శెట్టి సీతారాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చింత నరసయ్య, మెంతిని చిరంజీవి, ఈసం సుజాత, కొప్పుల రాణి, మోటార్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కేవిల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.